అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

## రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమయ్యారు. ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో పార్టీ అగ్రనేతను ముఖ్యమంత్రి కలిశారు. తెలంగాణలో రాజకీయ పరిస్థితులపై వారి మధ్య చర్చ జరిగింది. తెలంగాణలో నిర్వహించిన కుల గణన అంశం కూడా వారి మధ్య చర్చకు వచ్చింది. కుల గణన, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలు, తదనంతర పరిణామాలపై చర్చించారని సమాచారం. పీసీసీ కార్యవర్గ కూర్పుపై కూడా రాహుల్ గాంధీతో చర్చించారని సమాచారం. త్వరలో సూర్యాపేట, గద్వాలలో బహిరంగ సభలను నిర్వహిస్తున్నామని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించారు.

## వేగంగా తెలంగాణ అభివృద్ధి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.15.02 లక్షల కోట్లు, వృద్ధిరేటు 14.5 శాతం ఉందని వివరించారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ.3.56 లక్షలుగా ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అభివృద్ధి అనేది కేవలం సంఖ్యల ద్వారా మాత్రమే కాకుండా రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలతోపాటు గ్రామీణ ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నామనేదే మెరుగైన ప్రయాణమని అన్నారు. ఈ ప్రయాణంలో నాబార్డ్ కీలక భాగస్వామిగా ఉందనీ, రాబోయే రోజుల్లో మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. వ్యవసాయ రంగానికి రుణ సహాయం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని సూచించారు.

సంపుటి: 01 సంచిక : 145. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.16.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# క్యాబినెట్ విస్తరణ నా ఒక్కడి నిర్ణయం కాదు : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రధాని మోడీని కించపరిచేలా మాట్లాడలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా ఆయన రాహుల్ గాంధీ భేటీ అనంతరం మీడియాతో చిట్ చాట్ లో పాల్గొన్నారు. తెలంగాణలో కులగణన దేశానికే రోడ్డు మ్యాప్ అన్నారు. ఎవరు ఏమనుకున్నా ఎలాంటి విమర్శలు చేసినా నేను పట్టించుకోనని తెలిపారు. నాపై అబద్ధపు ప్రచారాలు చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. నేను ప్రధానిని కించపరచలేదు. కులగణన పై రాహుల్ గాంధీకి వివరించాను. ప్రతిపక్షాలు కులగణన పై అనవసర రాద్ధాంతం చేస్తున్నాయి. క్యాబినెట్ విస్తరణ నా ఒక్కడి నిర్ణయం కాదు. నేను కొందరికీ నచ్చకపోవచ్చు.. తనను కొందరూ అంగీకరించకపోవచ్చు అన్నారు. అయినా తన పని తాను చేసుకుపోతున్నానని తెలిపారు. రాజకీయ కోణంలో కాదు.. ప్రజాకోణంలోనే కులగణన జరిగిందని తెలిపారు. అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంట్ లో బిల్లు తీసుకొస్తామని తెలిపారు. ఏ ఒక్క అంశాన్ని కూడా పక్కకు పెట్టడం లేదని.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

# మహా కుంభమేళా గడువు పొడిగించండి: అఖిలేష్ యాదవ్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగున్న మహా కుంభమేళాకు కోట్లాది భక్తులు పోటేత్తుతున్నారు. అక్కడికి వెళ్లే రైళ్లతోపాటు రహదారులు కిక్కిరిసపోయాయి. దీంతో కొందరు భక్తులు కుంభమేళాకు వెళ్లలేకపోవడంపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ స్పందించారు. ఈ నేపథ్యంలో మహా కుంభమేళా గడువును పొడిగించాలని యూపీ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. 'ఇప్పుడు చాలా మంది మహా కుంభ్‌కు వెళ్లాలని కోరుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితిలో మహా కుంభ్ సమయ పరిమితిని ప్రభుత్వం పొడిగించాలి' అని అన్నారు. కాగా, గతంలో మహా కుంభ్, కుంభమేళా 75 రోజులు కొనసాగినట్లు అఖిలేష్ యాదవ్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న మహా కుంభమేళా గడువు తక్కువగా ఉందని చెప్పారు. మహా కుంభమేళకు వెళ్లలేని భక్తుల కోసం గడువును ప్రభుత్వం పొడిగించాలని కోరారు. గత నెలలో కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి సంఖ్యను ప్రభుత్వం దాచిందని ఆయన ఆరోపించారు.

# జయలలిత ఆస్తులు తమిళనాడు సర్కారుకు అప్పగింత



తమిళనాడు :అమృత్ తెలంగాణ: ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికారులు శుక్రవారం అప్పగించారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారాగారంలో ఇప్పటివరకు జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరిచారు. 10 వేల చీరలు, 750 జతల చెప్పులు, 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు, 601 కిలోల వెండి వస్తువులు, 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులు, 8,376 పుస్తకాలు, తదితరాలను తీసుకెళ్లడానికి భారీ భద్రతతో అధికారులు ఆరు ట్రంకు పెట్టెలను తీసుకువచ్చారు. న్యాయమూర్తి హెచ్‌ఎన్ మోహన్ సమక్షంలో వాటన్నిటినీ అధికారులకు అప్పగించారు. జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004 లో తమిళనాడు నుంచి కర్నాటకకు బదిలీ అయినప్పుడు అక్కడ జప్తు చేసిన ఆస్తులు, పత్రాలను ఇక్కడికి తీసుకువచ్చి భద్రపరిచారు. మరోవైపు తాము జయలలితకు వారసులమని, ఆ ఆస్తులను తమకే అప్పగించాలని జె.దీపక్, జె.దీప అనే వ్యక్తులు వేసుకున్న అర్జీని కర్నాటక హైకోర్టు ఇదివరకే కొట్టివేసింది. దాన్ని సవాల్ చేస్తూ వారు సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌నూ అక్కడి ధర్మాసనం తోసిపుచ్చింది. జప్తు చేసుకున్న సమయంలో ఈ ఆస్తుల విలువను రూ.913.14 కోట్లుగా అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో ఆస్తులను కోర్టు, ప్రభుత్వ అధికారుల సమక్షంలో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించారు. ఈ విలువైన వస్తువులను స్వీకరించడానికి తమిళనాడు హోంశాఖ సంయుక్త కార్యదర్శి కోర్టుకు హాజరయ్యారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ట్రెజరీ అధికారులు ఆస్తులను జాగ్రత్తగా అప్పగించారు. ఆ ఆస్తులకు సంబంధించిన రికార్డులను నమోదు చేసే మొత్తం ప్రక్రియను తమిళనాడు అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. ఈ మొత్తం ప్రక్రియ ఒక మూసి ఉన్న గదిలో జరిగింది. చట్టపరమైన విధానాలను అనుసరించి విలువైన వస్తువులను అధికారికంగా తమిళనాడు అధికారులకు అప్పగించారు.

# ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలి: కవిత



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రులు ఉన్నారని అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని కవిత విమర్శించారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారని అన్నారు. కళ్ల ముందే నీళ్లు వెళ్లిపోతున్నా సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. పోలవం ఏడు మండలాల కోసం తాము ఎంతో పోరాటం చేశామని చెప్పారు.

# సంగీత దర్శకుడు తమన్‌కు బాలయ్య ఖరీదైన కానుక..!





తెలంగాణ :అమృత్ తెలంగాణ: సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్‌కు టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ ఖరీదైన పోర్షే కారును గిఫ్ట్‌గా ఇచ్చారు. బాలయ్య–తమన్‌ల కాంబినేషన్‌లో వచ్చిన సినిమాలు హిట్ అయిన సంగతి విదితమే. తాజాగా విడుదలైన 'డాకు మహారాజ్' కూడా హిట్టందుకుంది. అలాగే సినిమాతో పాటు వ్యక్తిగతంగా కూడా బాలకృష్ణ, తమన్ ల మధ్య మంచి రిలేషన్ ఉంది. ఇక తాజాగా తమన్ కు బాలయ్య ఓ సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు. ఖరీదైన పోర్షే కారును బహుమతిగా ఇచ్చారు. కెరీర్ పరంగా మరెన్నో విజయాలు అందుకోవాలని యువ సంగీత దర్శకుడిని ఆశీర్వదించారు. తమన్ కు బాలకృష్ణ కారు బహుమతిగా ఇస్తున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ విషయాన్ని తెలియజేస్తూ హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఆంకాలజీ యూనిట్ ప్రారంభోత్సవంలో తమన్ గురించి బాలయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "తమన్ నాకు తమ్ముడితో సమానం. వరుసగా నాలుగు హిట్లు ఇచ్చిన తమ్ముడికి ప్రేమతో కారు గిఫ్ట్ గా ఇచ్చాను. భవిష్యత్తులోనూ మా ప్రయాణం ఇలాగే కొనసాగుతుంది" అని అన్నారు.

## బీఎస్ఎన్ఎల్‌కు గొప్ప మలుపురాయి

న్యూఢిల్లీ:అమృత్ తెలంగాణ: ఇటీవల లక్షలాది వినియోగదారు లను ఆకర్షిస్తూ.. ప్రయివేటు టెల్కోలకు ముచ్చె మటలు పట్టిస్తోన్న ప్రభుత్వ టెల్కో బీఎస్ఎన్ఎల్ తాజాగా లాభాల్లోకి వచ్చి గొప్ప మలుపురాయిని సాధించింది. 17ఏండ్ల తర్వాత తొలిసారి లాభాలు ప్రకటించడం విశేషం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన త్రైమా సికంలో రూ.262 కోట్ల నికర లాభాలు సాధిం చడం.. సంస్థకు గొప్ప మలుపు రాయి అని కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్ వ్యాపా రాన్ని మరింత విస్తరించడంతో పాటు ఖాతాదా రులను పెంచుకోవడం ద్వారా ఇది సాధ్యపడిందని మంత్రి పేర్కొన్నారు. గతేడాది జూన్ త్రైమాసి కంలో 8.4 కోట్లుగా ఉన్న వినియోగదారులు .. డిసెంబర్ ముగింపు నాటికి 9 కోట్లకు చేరిందని తెలిపారు. గడిచిన త్రైమాసికంలో బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల ఆదాయంలో 15 శాతం వృద్ధి చోటు చేసుకోగా.. ఫైబర్ సేవల వ్యాపారం 18 శాతం పెరిగింది. అదే సమయంలో ఆర్థిక చెల్లిం పులు, నిర్వహణ ఖర్చులు రూ.1,800 కోట్లకు తగ్గించుకోగలిగింది. ఈ పరిణామాలు సంస్థ నికర లాభాలకు మద్దతును అందించాయి. 4జీ సర్వీసులను విస్తరించడానికి దేశ వ్యాప్తంగా లక్ష టవర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా.. ఇప్పటి వరకు 75 వేల టవర్లను ఇన్‌స్టాల్ చేశామని మంత్రి తెలిపారు. వీటిలో 60వేల టవర్లు అందుబాటులోకి వచ్చాయ న్నారు. 2025 జూన్ నాటికి లక్ష టవర్లు అందు బాటులోకి వచ్చే అవకాశముందన్నారు.

# ఏఐ టెక్నాలీజీపై ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ కామెంట్స్



ఎఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)అమృత్ తెలంగాణ: టెక్నాలజీని భారత్ సరిగా అందిపుచ్చుకోవడం లేదని, దీనిపై మోడీ ప్రభుత్వం మాటలే కానీ చేతలు లేవని కాంగ్రెస్ నేత రాహుల్ గాం ధీ అన్నారు. డ్రోన్‌లు, ఏఐ లాంటి కొత్త సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు మనకు బలమైన పునాది కావాలని ఆయన సూచించారు. డ్రోన్ సాంకేతికతను వివరిస్తూ తాజాగా ఎక్స్ లో ఒక వీడియోను పోస్టు చేశారు. డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చాయి. బ్యాటరీలు, మోటార్‌లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయని రాహుల్ అన్నారు. డ్రోన్‌లు కేవలం సాంకేతికత మాత్రమే కాదని, బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలని చెప్పారు. దీన్ని గ్రహించడంలో ప్రధాని మోడీ విఫలమయ్యారని తెలిపారు. ఏఐపై ప్రధాని ప్రసంగాలకే పరిమితమవుతుంటే.. మన పోటీ దేశాలు మాత్రం కొత్త సాంకేతికత వైపు పరుగులు పెడుతున్నాయి. కొత్త సాంకేతికను అందిపుచ్చుకోవడంలో మనకు బలమైన పునాది కావాలి. ఈ పునాదిని ఏర్పరచుకోవాలంటే.. వట్టి మాటలు కాదని. దానికి చేతలు కావాలని ఆయన అన్నారు. దేశంలో ప్రతిభ కలిగిన ఇంజనీరింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడంలో మనం విఫలమవుతున్నాం. ఆ దిశగా ఒక స్పష్టమైన వ్యూహం అవసరం. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం, దేశాన్ని ముందుకు నడిపేందుకు దృఢమైన పారిశ్రామిక నైపుణ్యం కావాలని రాహుల్ అభిప్రాయపడ్డారు. ఉత్పత్తి రంగంలో మన వైఫల్యం వల్లనే చైనా ఇక్కడ మకాం వేసిందని, ఇప్పటికైనా తయారీ రంగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాల్సి ఉందని రాహుల్ గాంధీ సూచించారు. 2014లో జీడీపీలో 15.3 శాతంగా ఉన్న మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఈరోజు 12.6 శాతానికి తగ్గిపోయిందని, గత 60 ఏళ్లలో ఇది అత్యంత కనిష్టమని అన్నారు. ప్రధానమంత్రిని తాను తప్పుపట్టడం లేదని, ప్రధాని మోడీ 'మేక్ ఇన్ ఇండియా' ఐడియా మంచిదే అయినా ప్రయత్నంలో విఫలం అయ్యారు అని ప్రయత్నించినా విఫలమయ్యారని మాత్రం చెప్పగలనని ఆయన వ్యాఖ్యానించారు. మొబిలిటీలో మార్పులకు నాలుగు టెక్నాలజీలు ప్రధానమని, ఎలక్ట్రిక్ మోటార్స్, బ్యాటరీస్, ఆప్టిక్స్, వాటన్నింటికంటే టాప్‌లో ఏఐ ఉంటుందని రాహుల్‌గాంధీ అన్నారు. ఏఐ గురించి మాట్లాడేటప్పుడు అది సొంత ఏఐ కాకపోతే దానికి అర్థం లేదని, ఎందుకంటే అది డాటాపై ఆపరేట్ అవుతుందని చెప్పారు. ఇవాళ మనం డాటాను చూస్తే ప్రొడక్షన్ సిస్టమ్ నుంచి వచ్చే ప్రతి సింగిల్ డాటా చైనాదేనని రాహుల్ అన్నారు.

# ఢిల్లీలా హైదరాబాద్ కానివ్వం: భట్టి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: భవిష్యత్ లో హైదరాబాద్ లోని చాలా వెహికల్స్ ను బ్యాటరీ వెహికల్స్ గా మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు డిప్యూటీ సీఎం భట్టి. ఎలక్ట్రానిక్ వాహనాలకుప్రోత్సాహకాలు ఇస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో గ్రీన్ తెలంగాణ సమ్మిట్ కు హాజరైన భట్టి.. భవిష్యత్తులో సిటీలో ఉన్న బస్సులను దశలవారీగా బ్యాటరీ బస్సులుగా మారుస్తామని చెప్పారు. ఢిల్లీ లాగా మన హైదరాబాద్ ని కానివ్వబోమన్నారు. భవిష్యత్ లో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులనే నడిపిస్తామన్నారు. ఫ్యూచర్ సిటీ ముఖ్యమంత్రి డ్రీమ్.. దానిని నెట్ జీరోసిటీగాచేయబోతున్నాం. హైదరాబాద్ ను నెట్ జీరో నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంలో ఒక మైలు రాయి లాంటిదని చెప్పారు. మూసీలో మంచినీళ్లు పారేలా చర్యలు తీసుకుంటామన్నారు. మూసీ ప్రక్షాళన కోసం ఎంతైనా ఖర్చు చేస్తామన్నారు. దశాబ్ద కాలంగా స్టేట్ లో ఎనర్జీ పాలసీ లేదన్నారు భట్టి. దావోస్ లో రాష్ట్రానికి లక్షా 50వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. ఫ్లై ఓవర్లు, సబ్ వే లు నిర్మిస్తామన్నారు.

# 17 నుంచి ఫాస్ట్ ట్యాగ్ కొత్త రూల్స్




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: దేశంలోని వాహన వినియోగదారులకు కొత్త ఫాస్ట్ ట్యాగ్ నియమ నిబంధనలు అమల్లోకి రాబోతున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2025 జనవరి 28న కొత్త నియమాలను జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 17, 2025 నుంచి మీరు టోల్ ప్లాజాకు చేరుకున్న తర్వాత 60 నిమిషాల కంటే ఎక్కువ సమయం తీసుకుంటే, ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ అవుతుంది. ఆ సమయంలో చెల్లింపులు జరగవు. అదేవిధంగా ట్యాగ్‌ను టోల్ ప్లాజా వద్ద చూపించిన తర్వాత కనీసం 10 నిమిషాలకు బ్లాక్‌లిస్ట్ చేయబడితే కూడా చెల్లింపులు జరగవు. ఈ కొత్త నియమాల ప్రకారం వినియోగదారులకు 70 నిమిషాల సమయం లభిస్తుంది. దీని ద్వారా వారు తమ ఫాస్ట్ ట్యాగ్ స్థితిని అప్‌డేట్ చేసుకోవచ్చు. టోల్ ప్లాజాకు చేరుకుని, చివరి క్షణంలో ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్ చేస్తే, అది మీకు ప్రయోజనం చేకూర్చదు. మీ ట్యాగ్ ముందే బ్లాక్‌లిస్ట్ చేయబడితే, టోల్ ప్లాజా వద్ద రీఛార్జ చేసినా, చెల్లింపులు జరగవు. దీని కారణంగా మీరు రెట్టింపు టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. ఇది వినియోగదారులకు అదనపు భారంగా పరిణమించనుంది. అలాగే ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ లిస్ట్‌లో ఉన్నప్పుడు మీరు టోల్ ప్లాజాను దాటితే రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తారు. ఈ సమయంలో మీరు 10 నిమిషాల ముందు ట్యాగ్ రీఛార్జ్ చేస్తే, మీరు పెనాల్టీ వాపసు పొందవచ్చు. దీనివల్ల మీరు అదనపు ఛార్జీలు చెల్లించకుండా ఉండవచ్చు.

# కుబీర్ లో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై రవీందర్,



సేవాలాల్ మహారాజ్ గురించి మాట్లాడుతున్న డాక్టర్ సాప పండరి



బంజార మహిళలు ఎంతో ఉత్సాహంగా వారి సంస్కృతిపరమైన నాట్యప్రదర్శన చేస్తున్న మహిళలు

నిర్మల్ జిల్లా కుబీర్ ఫిబ్రవరి 15 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కెం0ద్రములో శనివారం ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి అంగరంగ వైభవంగా జరిగాయి.ఆలయ కమిటీ నాయక్ వసంత్ రావు నాయక్, పూజారి సుధం, సమస్త బంజారా బంధుమిత్రుల సమక్షంలో మంత్రోచ్చారణల మధ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో భాగంగా ముఖ్య అతిథిగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవీందర్,గౌరవ అతిథులుగా కుబీర్ మండల విద్యుత్ శాఖ ఏఈ ఆదిత్య కదం, సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి, పబ్బు ధర్మపురి మాట్లాడుతూ జగదాంబ దేవి మెచ్చిన గొప్ప మహాత్ముడని,సామాజిక సేవకుడని,ఉద్యమకారుడని, గిరిజన పుత్రుల కోసం తన జీవితాన్ని పోరాటం చేసి, బంజారా జాతి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చినటువంటి గొప్ప మహనీయుడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుబీర్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి శ్రీ అల్కతాయి సంజీవ్, దేవరావు, దేవు,డాక్టర్ శివరాం,ఈశ్వర్,కృష్ణ,జాదవ్ రోహిదాస్,కులభూషణ్, కుమార్ నాయక్,వినీత్, బంజారా సోదరులు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేయగా,ఈ సందర్భంగా బంజారా మహిళలు వారి సాంస్కృతికపరమైన నృత్యాలు చేస్తూ అలరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# మాత రమాయి జయంతి వేడుకలను జయప్రదం చేయండి...

## నిర్మల్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భత్తుల రంజిత్ కుమార్, పిలుపు...



అంబేద్కర్ సంఘం నాయకుల పిలుపు

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 15 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో ఈరోజు ఆదివారం బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి సతీమణి మాత రమాయి, 127 జయంతి సందర్భంగా ఈరోజు ఆదివారం బుద్ధ విహార్ బైంసా ఆధ్వర్యంలో ఏక పాత్ర అభినయం నాటిక కలదని అందువలన జిల్లాలోని అంబేద్కర్ సంఘం నాయకులు సభ్యులు దళిత సంఘాల నాయకులు అందరూ కలిసి హాజరై విజయవంతం చేయగలరు అని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, కోరారు ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ళ వెంకట స్వామి, మాట్లాడుతూ మాత రమాయి సేవలు వెలకట్ట లేనివని గుర్తుచేశారు నాయకులు పురుషోత్తం, ఆకుల రమేష్, రత్నయ్య, శేకర్, రాజేశ్వర్ ఉన్నారు

# బోథ్ వి డి సి ఎన్నికల కోసం హడక్ కమిటీ ఎన్నిక



అమృత్ తెలంగాణ: బోథ్ పట్టణ కేంద్రం లోని విడిసి భవనం లో గ్రామ అభివృద్ధి నూతన కమిటీ ఎన్నిక కోసం ఎన్నికల హాడక్ కమిటీ నీ ఎన్నుకున్నారు ఈ కమిటీ ఎన్నికల అయ్యి కొత్త కమిటీ ఎన్నిక అయ్యే వరకు పూర్తిగా బాధ్యత వహిస్తారు అని తెలిపారు ఈ హడక్ కమిటీ సభ్యులుగా పుంద్రు దివాకర్ రెడ్డి, మంచికుంట మురిలిదర్,షేక్ అబుడ్,మాసం అనిల్ కుమార్,మల్లెపూల శివారెడ్డి,రావుల గణపతి నీ ఎన్నుకున్నారు వీరు రేపటి నుండి 15 రోజుల లోపల కుల సంఘ సభ్యులు తమ కులం నుండి ఇద్దరి పేర్లు ఇవ్వాలి అని తెలిపారు ఈ సమావేశం లో తాజా మాజీ అధ్యక్షుడు గట్ల గంగాధర్, మెరుగు బోజన్న,బుస రాము,నల్ల గంగయ్య, వడ్ల చందు, కొట్టల రమేష్ రెడ్డి, కరిపే శ్రీనివాస్, పెడిగేలా బోజాన్న,కడెర్గుల రాజశేఖర్

# ఘనంగా సేవలాల్ జయంతి



ముధోల్ :అమృత్ తెలంగాణ: మండలంలోని విట్టోలి తాండ,రాజు తాండ,చింతకుంటా తాండ,తరోడా తాండ,ఎడ్ బిడ్ తాండ, తదితర గ్రామాలలో శనివారం బంజారాల ఆరాధ్య సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బంజారాల నాయకులు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఎడ్ బిడ్ తండాలో ర్యాలీ చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బంజారాల కుల పెద్దలు , తాండ వాసులు, తదితరులు, పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



నిర్మల్ జిల్లా తానూర్ ఫిబ్రవరి 15 అమృత్ తెలంగాణ తానూర్ మండలం లోని భోసి గ్రామం లో గత కొద్దీ రోజుల క్రితం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ధర్మన్న, అనారోగ్యం కారణం గ మృతి చెందడంతో .విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి, శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు ఆయన వెంట మాజీ జిల్లా వైస్ చైర్మన్ రాజన్న, ఏఎంసి వైస్ చైర్మన్ ఎండీ .ఫరూక్ అహ్మద్, సత్యనారాయణ, సంజీవ్, నర్సయ్య, మల్లయ్య, పాల్గొన్నారు

# కేసీఆర్ జన్మదిన సందర్భంగా 17వ తేదీన నెరడిగొండలో బ్లడ్ డోనేషన్ క్యాంపు

గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో జరిగే బ్లడ్ డోనేషన్ క్యాంపును విజయవంతం చేయండి తెలంగాణ రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఈనెల 17వ తేదీన (సోమవారం) ఉదయం నుంచి గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నెరడిగొండ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాసం వద్ద బ్లడ్ డోనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతీ ఒక్కరు హాజరయి బ్లడ్ డోనేషన్ క్యాంపును విజయవంతం చేయగలరని కోరుతున్నాము. నోట్. పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఇదే ఆహ్వానంగా భావించి కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయగలరని మనవి. PA Akshay - 9440193304 PRO Mazhar - 8179179484 - బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

# ఈ వి ఎం గోదాం ను తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతీ నెల తనిఖీ లో భాగంగా శనివారం స్థానిక శాంతినగర్ ఈ వి ఎం గోదాం ను జిల్లా పాలనాధికారి రాజర్షి షా తనిఖీ చేశారు . ఈ సందర్భంగా గోదాం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అనంతరం తనిఖీ రిజిష్టర్ లలో సంతకం చేశారు. కలెక్టర్ వెంట సూపరెండెంట్ పంచపూల, సిబ్బంది దేవరాజ్, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.



అమృత్ తెలంగాణ:జోగులాంబ గద్వాల జిల్లా:- పుల్లూరు గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, గద్వాల జిల్లా పంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ 2 లక్షల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

# చలో బైంసా. చలో చలో బైంసా.

## మాత రామాబాయి అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి. నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ.

నిర్మల్ ఫిబ్రవరి 15(అమృత్ తెలంగాణ) శనివారం రోజు నిర్మల్ బుద్ధ విహార కమిటీ ఆధ్వర్యంలో మాతారామాయి అంబేద్కర్ 127 వ జయంతి ఉత్సవాల కరపత్రాలను నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్మల్ బుద్ధ విహార కమిటీ అధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి మాట్లాడుతూ మాతారామాయి అంబేద్కర్ జీవితం ఆధారంగా రూపొందించిన ఏకపాత్రాభి నయం క్రాంతి సూర్యచి చావాలి మాత రామాయి మావులి, కుమారి అంజలి బింబి సార్ గడుపాలే భవ్య దివ్య భీమ్ గీతాల కార్యక్రమం చోటే ఉ స్తాద్ -3 యొక్క గాయకురాలు, సమర్పకులు రమణి భ బిత ఆకాష్ పూణే మహారాష్ట్ర ప్రసిద్ధ కవయిత్రి నటి రచయిత్రి రాబోవుచున్నారు సాంస్కృతిక



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

కార్యక్రమాలు నిర్వహించబడునని అన్నారు ఈ కార్యక్రమం బుద్ధ విహార కమిటీ బైంసా మండలము బైంసా జిల్లా నిర్మల్ వారి ఆధ్వర్యంలో జరుపబడును.. ఈ కార్యక్రమము బుద్ధ విహార్ నరసింహ నగర్ బైంసా తాలూక ముధోల్ జిల్లా నిర్మల్ స్థలములో సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ బుద్ధ వివాహ కమిటీ అధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్ మునేశ్వర్, భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురళీధర్, కార్యదర్శులు హీరోల పురుషోత్తం, సంజీవ్ జాడే, రావుల గంగన్న, మధుకర్ గైక్వాడ్, లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బైంసాలో మాత రమాబాయి అంబేద్కర్ జయంతి మహోత్సవం

## పెద్ద ఎత్తున కుటుంబ సభ్యులతో పాల్గొనాలని బుద్ధ విహార్ కమిటీ సభ్యుల ఆదేశాలు.

## రమాబాయి జీవిత చరిత్రపై సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న మహారాష్ట్ర సింగర్లు,

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 15లి అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో నేడు భారత రాజ్యాంగం రచయిత బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క భార్య మాత రమాబాయి, జయంతి సందర్భంగా బైంసా పట్టణంలోని నరసింహ నగర్ బుద్ధ విహార్ వద్ద బుద్ధ విహార్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ నెల 16న.సాయత్రం 5 గంటలకు మాత రమాబాయి జీవిత చరిత్ర పై మహా రాష్ట్ర పూణే కు చెందిన రమణి బబిత ఆకాశ్ ద్వారా ఏకా పాత్రభినమం పై ప్రసంగాలు ఉంటాయి అని ఘడ్పలే అంజలి బింభి సార్ ఆధ్వర్యంలో భీమ్ గీతాలు కార్యక్రమం ఉంటాయని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని బుద్ధ విహార్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



అంబేద్కర్ సంఘం నాయకులు

# వాహనాల తనిఖీ చేపట్టిన రూరల్ సీఐ నైలు,

నిర్మల్ జిల్లా కుబీర్ ఫిబ్రవరి 15 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలో శనివారం సాయంత్రం 5 గంటలకు, సమయంలో కుబీర్ వివేకానంద చౌక్ దగ్గర బైన్సా రురల్ సీఐ నైలు, ఆధ్వర్యంలో వాహనలను తనిఖీ చేయడం జరిగింది, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ధ్రువ పత్రాలు ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలని, ట్రిపుల్ రీడింగ్ చేయరాదు అని, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండ పాటించాలని వాహనదారులను చెప్పడం జరిగింది, వెహికల్ చెకింగ్ లో కుబీర్ ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.




వాహనాలను తనిఖీ చేస్తున్న రూరల్ సీఐ నైలు, ఎస్సై రవీందం

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి...

## నేడు హరిహళ్లిలో నిర్వహించే సమావేశానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు హాజరు కావాలి....

## కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్, పిలుపు....

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 15 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలో ఈరోజు ఆదివారం ఉదయం 10:30 నిమిషములకు బైంసా పట్టణంలో ని హరియలి ఫంక్షన్ హాల్ లొ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం సమాజాభివృద్ధి ధ్యేయంగా ఉద్యోగకల్పనే లక్ష్యంగా పట్టాభద్రుల అభ్యున్నతే అజెండాగా ఉమ్మడి మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మన అల్ఫోర్స్ వూట్యూరి నరేందర్ రెడ్డి, రాబోతున్నారు కావున ముధోల్ నియోజకవర్గం లోని గ్రాడ్యుయేట్లు మరియు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మార్కెట్ చైర్మన్ మరియు డైరెక్టర్ లు మాజీ చైర్మన్లు మాజీ డైరెక్టర్ లు మాజీ సర్పంచ్లు మాజీ కౌన్సిలర్ లు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు ఎస్సీ సెల్ బీసీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఆత్మీయ బంధువులు మరియు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమన్ని విజయవంతం చెయ్యాలనీ ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్, పత్రిక ప్రకటనలు తెలిపారు



కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్

# గురుకుల డిగ్రీ కళాశాల అడ్మిషన్ పోస్టర్ ని విడుదల చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శనివారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా తన ఛాంబర్ లో గురుకుల డిగ్రీ కళాశాలఅడ్మిషన్ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశా లలోఆడ్మిషన్స్ ప్రారంభమ య్యాయని ఈ సందర్భంగా త్వరగా అభ్యర్థులు కళాశాలను సందర్శించి తమ అడ్మిషన్ ను నమోదు చేసుకావాలని, తెలుపుతూ కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా"శివ కృష్ణ సిబ్బంది రామకృష్ణ.. విట్టల్, రాజేష్, సురేందర్, ప్రితమ్, రమేష్ లు పాల్గొన్నారు.



# ఢిల్లీ శాసన సభ ఎన్నికల ఫలితాలు.

## ఆమ్ ఆద్మీ పార్టీ అంతరించిపోతుందా........ కాంగ్రెస్కు కలిసి వచ్చేనా.....

(అమృత్ తెలంగాణ 15 ' సంపాదకీయం ) ఢిల్లీ శాసన సభ ఎన్నికలలో బిజెపి 45.6 శాతం ఓట్లతో 48 సీట్లు తెచ్చుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) 43.6 శాతం ఓట్లతో 22 సీట్లు తెచ్చుకుంది. రెండు పార్టీల మధ్య ఓట్ల శాతం తేడా కేవలం రెండు శాతమే అయినప్పటికీ బిజెపికి 40 సీట్లు అదనంగా తెచ్చిపెట్టింది. ఢిల్లీ శాసన సభ ఎన్నికల ఫలితాలను వేర్వేరు దృక్కోణాలతో వీక్షించి విశ్లేషించడం జరుగుతున్నది. 27 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత బిజెపి ఢిల్లీ ఎన్నికలు గెలవడం ఆ పార్టీకి, మోడీ ప్రభుత్వానికి పెద్ద ఊపు నిచ్చిందనడంలో సందేహం లేదు. అదే సమయంలో పది సంవత్సరాలు అధికారం సాగించిన ఆప్ ఓడిపోవడంపై కూడా ఒక ప్రత్యేక తరహాలో భాష్యాలు వినిపిస్తున్నాయి. కార్పొరేట్ మీడియా, అలాగే రాజ్యానికి అనుకూలమైన వ్యాఖ్యాతలు ఆప్ చేసిన తప్పొప్పుల కారణంగానే ఓటర్లు శిక్షించారనే భావాన్ని ముందుకు తెస్తున్నారు.

కారణమేంటి?

అవినీతికి వ్యతిరేకంగా భారతదేశం అనే ఉద్యమం నుంచి ఆవిర్భవించిన ఆప్ ఇప్పుడు అవినీతి ఆరోపణలలో చిక్కి తన ప్రతిష్ఠ తనే మసకబార్చుకున్నదనీ, దాని నాయకుడైన అరవింద్ కేజ్రీవాల్ కళంకితుడైనాడని చెప్పడం జరుగుతున్నది. పూర్తి కాలం పాలించిన ఆప్ తొలి ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం చేసిన వివిధ వాగ్దానాలను నిలబెట్టుకోగలిగింది. ఇంటికి 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, ఉచిత నీటి సరఫరా, మొహల్లా ఆస్పత్రులు, ప్రభుత్వ పాఠశాలల స్థాయి పెంచడం వంటి పనులు చేసిందనేది సాధారణంగా వినిపిస్తున్న మరో మాట. అయితే రెండోసారి అధికారంలోకి వచ్చాక ఆప్ ప్రభుత్వం, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించడం తప్ప మరేమీ పని చేయలేక విఫలమైంది. లెఫ్టినెంట్ గవర్నర్కూ ఆప్ సర్కారుకు మధ్యన తగాదా కూడా ఓటమికి ఒక కారణంగా చూపడం జరుగుతున్నది. అయితే బాధ్యత రెండు పార్టీలపై పెట్టడమే ధోరణిగా వుంది. ఈ విధంగా ప్రభుత్వ వ్యతిరేకత ఉధృతమవడమే ఎన్నికల్లో ఆప్ ఎదురుదెబ్బ తినడానికి కారణమైందనే నిర్ధారణ చేయబడుతున్నది. మోడీ గ్యారంటీలు, డబుల్ ఇంజన్ సర్కార్ అనేవి ప్రజల తీర్పు పొందగలిగాయని తేల్చడం జరుగుతున్నది.

మలి ప్రభుత్వ పనితీరు

రెండోసారి వచ్చాక ఆప్ ప్రభుత్వం (2020-25) కొన్ని కీలక వాగ్దానాలను అమలు చేయలేకపోయిన మాట నిజమే. మౌలిక సదుపాయాలైన రోడ్లు, మురుగునీటి పారుదల, చెత్త నిర్మూలన, నీటి సరఫరా వంటివి క్షీణించిపోవడంతో ప్రత్యేకించి మధ్య తరగతి వర్గాలలో అసంతృప్తి నెలకొన్నది. ఒక సిద్ధాంతపరమైన వైఖరి లేకపోవడం ఆప్ అధికార ముద్రగా మారింది. చివరకు అది ఆ లోపానికే బలైంది. బిజెపి-ఆరెస్సెస్ల హిందూత్వ దుందుడుకు విధానాల ప్రభావాన్ని లేకుండా చేయడం కోసం నిరంతరం హిందూ మత ప్రతీకలకూ, మనోభావాలనూ సంతృప్తి పర్చే ప్రయత్నమే జరిగింది. దాడులకు గురవుతున్న ముస్లిం మైనారిటీలకు మద్దతుగా ఒక నికరమైన వైఖరి తీసుకుని నిలబడకుండా ఆప్ ఎప్పటికప్పుడు దూరంగా వుండిపోయింది. ఆప్ ప్రభుత్వం అంతకంతకూ అందుబాటులో లేకుండా పోయింది. కార్మికులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో సహా వివిధ తరగతుల ప్రజల సమస్యలను పెడచెవిన పెట్టింది. ఇక చివరగా ఒక స్వచ్ఛమైన, అవినీతి రహితమైన పార్టీగా ఆప్కున్న ప్రతిష్ఠ దెబ్బతిని పోయింది. మోడీ ప్రభుత్వం బనాయించిన తప్పుడు కేసుల కంటే ముఖ్యమంత్రి నివాసం భారీ ఖర్చుతో మరమ్మతులు చేసి పునరుద్ధరించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడింది. బిజెపి సాగించిన శేష్మహల్ ప్రచారం ఓటర్లలో ఒక భాగంపై ప్రభావం చూపించింది.

మోడీ సర్కారు దాడి

ఈ విషయాలన్నీ నిజమని ఒప్పుకున్నప్పటికీ ఎన్నికల ఫలితానికి ప్రధాన కారణం మాత్రం ఆప్ ప్రభుత్వంపైనా దాని నాయకత్వంపైన మోడీ ప్రభుత్వం, బిజెపి అదేపనిగా సాగించిన దాడి అనే నిజాన్ని మాత్రం తగ్గించి చూపడం, పట్టించుకోకపోవడం జరుగుతున్నది. జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీలో జరిగింది స్వతంత్ర భారతంలో ఎన్నడూ ఎరగనిది.

రాజ్యాంగ విరుద్ధమైన పద్ధతులతో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని దాదాపు హస్తగతం చేసుకున్నది. 1991 చట్టం ప్రకారమైతే ఢిల్లీ ప్రభుత్వం పరిమితమైన అధికారాలు కలిగివుంది. పోలీసులు, శాంతి భద్రతలు, భూమి నిర్వహణ వంటివి లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెట్టబడ్డాయి. అయితే 2020 ఎన్నికల్లో ఆప్ను ఓడించలేక పోయిన మోడీ ప్రభుత్వం ఢిల్లీ ప్రభుత్వం చేతి నుంచి పాలనా సర్వీసులను కూడా లాగేసుకోవడం కోసం మోసపూరతమైన పన్నాగాలకు పాల్పడింది.

అధికారుల నియామకం, బదిలీలను లెఫ్టినెంట్ గవర్నర్ తన చేతిలోకి తీసుకున్నారు. ఉన్నతాధికారులు మంత్రుల మాట వినడం మానేసి లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాల కోసం చూడటం ప్రారంభించారు. ఈ ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఢిల్లీ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లింది. 2023 మే లో ఇచ్చిన తీర్పులో సుప్రీం కోర్టు లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలను తోసిరాజన్నది. ప్రజా భద్రత, పోలీసు, భూమి వ్యవహారాలు తప్ప మిగిలిన అన్ని ప్రభుత్వ సర్వీసుల్లోనూ ఢిల్లీ ప్రభుత్వానికే అదుపు వుంటుందని



అమృత్ తెలంగాణ బ్యూరో సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,

చెప్పింది. కేంద్ర హోం మంత్రి ఈ తీర్పును ఆమోదించలేకపోయారు. లెఫ్టినెంట్ గవర్నర్ పరిధిలోనికే సర్వీసులను చేరుస్తూ ఆర్డినెన్సు తీసుకొచ్చారు. ఉత్తరోత్తరా దీన్నే ఢిల్లీ ఎన్సిటి ప్రభుత్వ చట్టానికి సవరణల రూపంలో పొందుపర్చారు.

ఈ మొత్తం కాలమంతటా కూడా ఉన్నతాధికారులు మంత్రుల మాట వినకపోవడమే గాక ఆ మంత్రుల ఆదేశాలకు వ్యతిరేకంగా పనిచేయడం కానవచ్చింది. లెఫ్టినెంట్ గవర్నర్, ఉన్నతాధికారులు కుమ్మక్కై మంత్రుల మీద ఆరోపణలు బనాయించారు. వీటన్నిటికీ పరాకాష్టగా ఒక సీనియర్ మంత్రిని అరెస్టు చేయడం, ఉప ముఖ్యమంత్రి, అంతిమంగా స్వయంగా ముఖ్యమంత్రి అందరినీ జైలుకు పంపించారు. కేంద్రం అధికారాలన్నీ హరించడంతో నీటి సరఫరా వంటి అత్యవసర సర్వీసులు అనేకం దెబ్బతిన్నాయి. ఉదాహరణకు ఢిల్లీ అసెంబ్లీ 2024 బడ్జెట్లో ఢిల్లీ జల్ బోర్డుకు 3000 కోట్లు కేటాయించింది. శాసనసభ చట్టం ద్వారా కేటాయించిన బడ్జెట్ మొత్తం ఇది. అయినా ఆర్థిక శాఖ కార్యదర్శి జల్ బోర్డుకు నిధులు బదలాయింపు కాకుండా అడ్డుపడ్డారు. ఈ విషయంలో ఉపశమనం కోసం ఢిల్లీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించవలసి వచ్చింది.

కనుక కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిష్టంభనలో పడేయడం, సీనియర్ ఉన్నతాధికారుల సాచివేత చర్యలు ఆప్ ప్రభుత్వానికి నష్టదాయకంగా పరిణమించాయి. మోడీ ప్రభుత్వం తను చేసిన ఈ నేరం వల్లనే లబ్ధి పొందగలిగితే ఆప్ ప్రభుత్వం తన అసమర్థ నిర్వహణకు మూల్యం చెల్లించింది.

ఫలితాల పాఠాలు

ఢిల్లీ ఎన్నికల సమరంలో వచ్చిన ఈ ఫలితం బిజెపిని ఓడించేందుకు అన్ని లౌకిక పార్టీలూ ఒక తాటి పైకి రావాలనే పిలుపుకు దారితీసి వుండాల్సిందని ఎవరైనా ఆశిస్తారు. ప్రజాస్వామ్యంపైన, సమాఖ్యతత్వంపైన బిజెపి చేస్తున్న దుర్మార్గమైన దాడులను వెనక్కు కొట్టడానికి అదే మార్గమని భావిస్తారు. అయితే ఇదే జరగలేదు. ఆప్ కూడా ప్రజల్లో ఈ ప్రచారాన్ని బలంగా తీసుకుపోలేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అనుసరించిన వైఖరిని 'ఇండియా' వేదిక లోని ఇతర పార్టీలు విమర్శించడం సరైన పనే. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం మొత్తం ఆప్ను ఓడించడంపైనా, దాని నాయకుడైన కేజ్రీవాల్ను అవినీతిపరుడుగా ముద్ర వేయడంపైనా కేంద్రీకరించింది. ఈ తరహా ప్రచారానికి రాహుల్ గాంధీయే శ్రీకారం చుట్టారు. అంతేగాక గత ఎన్నికల్లో 4.26 శాతం ఓట్లు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఆప్తో ఎలాంటి అవగాహన సాధ్యం కాని పరిస్థితుల్లో అసెంబ్లీలోని మొత్తం 70 సీట్లకు పోటీ పెట్టి వుండాల్సింది కాదు. ఆప్ నుంచి పెద్ద భాగం ఓటర్లు దూరం కావడం ఒక ప్రధాన కారణమైతే అప్ ఓడిపోయిన 13 సీట్లలో దానికి, కాంగ్రెస్కు కలిపి ఓటమి తేడా కన్నా ఎక్కువగా ఓట్లు పొందాయి. ఆప్ నాయకులైన కేజ్రీవాల్, మనీశ్ శిశోడియా, సురభి భట్టాచార్య అందరూ ఓడిపోగా వారి ఓట్ల తేడా కన్నా కాంగ్రెస్కు వచ్చిన ఓట్ల సంఖ్య ఎక్కువగా వుంది. లౌకిక, ప్రజాస్వామిక ప్రతిపక్షాలకు ఈ ఓటమి కొంత నిరుత్సాహకరమైనదే అయినా ఆప్కు 44 శాతం మంది ఓటు చేయడమనే యథార్థం చెరిగిపోదు. వారిలో అత్యధికులు పేద వర్గాలు, మహిళలు కావడం విశేషం.

# కోటీశ్వరుడు.. కానీ విరిగిన ఫోనే వడతాడు.. ఎందుకంటే

## పేదరికం నుంచి వచ్చిన క్రీడాకారుడు.......



అమృత్ తెలంగాణ శాడియో మానే, ప్రపంచ ప్రఖ్యాత ఫుట్బాల్ ఆటగాడు, అతను 2019 సంవత్సరానికి ఆఫ్రికా యొక్క ఉత్తమ ఆటగాడిగా ఎంపికయ్యాడు, అతని వయసు 27 సంవత్సరాలు. ఇతడు వారానికి 1 కోటి 40 లక్షలు, సంవత్సరానికి 27 కోట్ల రూపాయలు సంపాదిస్తాడు. అతను చాలా సార్లు, చాలాచోట్ల విరిగిన ఫోన్తో కనిపించాడు. కోటీశ్వరుడై ఉండి విరిగిన ఫోన్ వాడుతున్నాడని చాలా మంది అతన్ని ఎగతాళి చేశారు. ఒక ఇంటర్వ్యూలో, ఫోన్ను మార్చడం గురించి అడిగినప్పుడు, నేను దాన్ని రిపేర్ చేయించుంటా అని సమాధానం ఇస్తాడు, యాంకర్ నవ్వుతూ మీరు కొత్తది ఎందుకు కొనుక్కోలేరు అని అడిగితే, నేను అలాంటివి వెయ్యి, 10 ఫెరారీ, 2 జెట్ విమానాలను, డైమండ్ గడియారాలు కొనగలను. అయితే ఇవన్నీ నాకు ఎందుకు ?? నేను పేదరికాన్ని చూశాను, నేను చదవలేకపోయాను, ఆ కారణంగా, ప్రజలు చదువుకునేలా నేను పాఠశాలలు నిర్మించాను, ప్రజలు ఫుట్బాల్ నేర్చుకునేలా స్టేడియాలు నిర్మించాను. నాకు బూట్లు ఉండేవి కావు, బూట్లు లేకుండా ఆడేవాడిని, మంచి బట్టలు లేవు, తినడానికి తిండి ఉండేది కాదు ఈ రోజు నేను చాలా సంపాదించాను, కాబట్టి నేను దానిని నా ప్రజలతో పంచుకోవాలనుకుంటున్నాను. సాడియో మానే సెనెగల్ (పశ్చిమ ఆఫ్రికా) కు చెందినవాడు మరియు తన దేశ ప్రజల కోసం చాలా చేస్తున్నాడు.

# తలమడుగు మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల.చేసిన తుడుం దెబ్బ నాయకులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడం గణేష్ మాట్లాడుతూ వచ్చేనెల తేదీ 8,03,2025 న అదిలాబాద్ జిల్లా మవల మండలం కొమరం భీమ్ కాలనీ లో అంతర్జాతీయ శ్రామిక మహిల దినోత్సవం మరియు సభను ఆదివాసి మహిళా సంఘం తుడుం దెబ్బ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది ఆకాశంలో సగం భూమిలో సగం ప్రపంచంలో సగభాగమైన స్త్రీ ఆధునిక యుగంలో కూడా వివక్షతకు గురవుతూనే ఉంది తరాలు మారిన మహిళ తలరాతలు మారలేదు స్త్రీ చరిత్ర లేనిదే ప్రపంచ మార్పు లేదు ఆదివాసి స్త్రీ రక్తం చుక్క రాని చరిత్ర అంటూ లేదు అడుగడుగునా స్త్రీల బలహీనతలను బానిసగా మార్చి మతాల ముసుగులో మను ధర్మం కన్ను సన్నల్లో మన దేశం మహిళను అణిచి వేస్తూనే ఉంది ప్రపంచ సామ్రాజ్యవాద విష సంస్కృతిలో అంగడి సరుకుగా అంగాలను వ్యాపారం చేస్తూ పురుషాధిక్యత కొనసాగుతుంది పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు తాము విలాస వ్యాపార వస్తువులను కాదు మేము కూడా సంఘజీవులు దేనిలో తక్కువ కాదు అంటు 28, 2, 1909,న శ్రామిక మహిళలకు జీవించే హక్కు కల్పించాలని డిమాండ్ తో మొదలైనవి అమెరికా దేశంలో ప్రారంభమై రష్య జర్మనీ డెన్మార్క్ ప్రపంచమంతట పోరాటాలు కొనసాగినాయి మహిళ లోకం గొంతెత్తి న రోజు అదే ఫిబ్రవరి 1909 రోజు తర్వాత,1910 రెండవ శ్రామిక మహిళ అంతర్జాతీయ సదస్సులో క్లార జెట్కిన్ మహిళలకు పనిచేసే ప్రదేశాల లో మెరుగైన సౌకర్యాలు శ్రమకు తగ్గ వేతనం పని గంటలు తగ్గించాలని వివక్షత అసమానతలు వ్యతిరేకంగా ఓటు హక్కు కోసం పోరాడారు ఆకలితో అసమానలతో చావడం కన్నా పోరాడుతూ చావడమే మేలు అన్నారు ఈ నినాదం ప్రపంచాన్ని కదిలించింది అన్నారు అంతర్జాతీయ వీధుల్లో చర్చకు వచ్చింది మహిళల ఐక్యతను పెంపొందించడానికి ఒక వేదిక కావాలని ప్రపంచ దేశాలు మహిళా దినోత్సవం రోజును ప్రకటించాలని పిలుపునివ్వడం జరిగింది తేదీ 1997 న ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సభ్య దేశాలు జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగింది అప్పటినుండి మహిళా లోకం అంతా మహిళ దినోత్సవం జరుపుకుంటున్నారు ఈ సభల నుండి పిలుపునిస్తూ భూమి బుక్తి విముక్తి తో పాటు స్త్రీల సమస్యలు సామాజిక సమస్యలు ముడిపడి ఉన్నాయని దోపిడీ దౌర్జన్యం వెూసాలు మూలాలను గుర్తించకుండా స్త్రీ విముక్తి కాజాలదని సమాజం మార్పు రాదని సమానత్వపు హక్కు లు అందవు కాబట్టి పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటాలకు భాగ్య



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ గోడెం గణేష్ మరియు నాయకులు

స్వాములవుతూ ప్రాణ త్యాగం చేసిన వీరనారులు రాణి దుర్గావతి సమ్మక్క సారలమ్మ సావిత్రి బాయి పూలే రంగవల్లి పద్మక్క బెల్లి లలిత భూమి బుక్తి విముక్తి కై పోరాడిన వీరవనితలు కందేలా మల్లక్క వెట్టి ఇస్రు బాయి ప్రాణ త్యాగాలను గుర్తించి మహిళ లోకం మేలుకొని ముందుకు సాగాలి వారి ఆశయ లక్ష్యం ప్రపంచ మహిళల హక్కులు స్వేచ్ఛ సమానత్వం పీడిత దళిత బహుజను మైనార్టీ ఆదివాసి మహిళలపై మనదేశంలో ప్రతిరోజు ఏదో ఒకచోట లైంగిక అత్యాచారం హత్య వరకట్నం కోసం పరువు కోసం ప్రేమ కోసం యాసిడ్ కిరోసిన్ మంటల్లో కాలిపోతూనే ఉంది అణచివేత గృహ హింస జరుగుతూనే ఉంది దీనికి తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలు తక్కువేమీ కాదు ఆదివాసి ప్రాంతాల్లో మహిళలపై అధికారికంగా అత్యాచారాలు హత్యలు పచ్చని అడవుల్లో ఎర్రని రక్తపు మరకలు కనిపిస్తాయి మాట్లాడే గొంతుకులను నొక్కడం కష్టాలు కన్నీళ్లు రాని రోజు అంటూ లేదు నిత్యకృతంగా మారింది ఆదివాసి ప్రాంత స్వయంప్రతి ప్రతికై నేత్తుటి సాక్షిగా రాజ్యాంగ హక్కుల రక్షణకు ఉద్యమాలు చేసినారు ఆదివాసి అస్తిత్వం కాపాడుకునే సమస్య ఏర్పడింది ఈ క్రమంలో ఆదివాసి మహిళలై ఆదివాసి హక్కులను రక్షించిన మహిళా మణులను త్యాగాలను గుర్తించవలసిన అవసరం ఉందని ఆదివాసి సమాజమే మాతృ స్వామిక సమాజం బయటి సమాజం కంటే భిన్నం ప్రకృతిని స్త్రీమూర్తులను దైవంగా కొలుస్తారు ఇటువంటి సమాజంపై మహిళలపై సాంస్కృతి సాంప్రదాయాలపై దాడి జరుగుతుంది ఈశాన్య మధ్య భారతదేశంలో ఆదివాసి మహిళలపై శాంతి పేరిట అరాచక క్రూరత్వం అత్యాచార హత్యలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నిర్భయ దిశ లాంటి చట్టాలు ఎన్ని ఉన్న ఆదివాసి మహిళలకు న్యాయం జరగనీ పరిస్థితి ఈ క్రమంలో ఆదివాసీ మహిళలపై కేసులు కోర్టుల చుట్టూ తిప్పుతున్న పరిస్థితి


కాబట్టి ఐక్య ఉద్యమలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది


మహిళలకు చట్టబద్ధహక్కులు ఎన్ని ఉన్న స్త్రీలను వ్యాపార వస్తువుగా ఆబలాలుగా పిల్లలు కానే యంత్రంగా భావిస్తున్న మత సాంప్రదాయాల విష చక్ర సమాజంలో కుటుంబం నుంచి మొదలుకొని విద్య ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో స్త్రీలు అనేక రకాలుగా వివక్షత అణిచి వేతకు ఆత్మమ గౌరవం హక్కులు భద్రత సమానత్వం సామాజిక న్యాయం సంపూర్ణ అవకాశాలు సాధించడంలో వెనుకంటే ఉన్నారు దీనికి తోడు కించపరిచే దిగజారిచే వ్యాపార ప్రకటనలు సినిమాలు సీరియల్స్ నీచ సంస్కృతికి వ్యతిరేకంగా చైతన్య పరచడం ఎంతైనా అవసరం ఉంది దీర్ఘాలిక తక్షణ పరిష్కారాలు రెండింటిని పట్టించుకోవలసిందే ఎవరు ఒంటరిగా విముక్తి కాలేరు మహిళా సంఘటీత శక్తి ఎంతో అవసరం అణచ బడిన దగపడిన పీడిత దళిత బహుజన మైనార్టీ ఆదివాసి కార్మిక కర్షక శ్రామిక మహిళలకు అండగా నిలబడి మహిళా విముక్తి పోరాటం భావితరానికి అందిద్దాం. ఈ పురుషాధిక్య సమాజంలో మహిళ కు సమానంగా సమ న్యాయం రాజకీయ సామాజిక భాగస్వామ్యం చేయమని కోరుతున్నాం దీనిపై ఉద్యమించాలని అన్ని వర్గాల మహిళలకు ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు మేధావులకు కార్మిక కర్షక వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం తేదీ,08, 03,2025, న అదిలాబాద్ జిల్లా మావాల మండలం, గ్రామం కొమురం భీమ్ కాలనీలో జరిగే అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం మరియు సభకు తెలంగాణ రాష్ట్రంలోని మహిళలు ప్రజాస్వామిక వాదులు కార్మిక కర్షక విద్యార్థి యువజన ఉద్యోగ ఉపాధ్యాయ మేధావులు అన్ని వర్గా ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయ వంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గోడం గణేష్. తుడుం దెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్ర జ్ఞానేశ్వర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగాల పోచన్న తలమడుగు మండల అధ్యక్షులు మెస్రం కేశవ్ ఆదిలాబాద్ రూరల్ మండల అధ్యక్షులు గోడం భుజంగరావు తలమడుగు మండల ప్రధాన కార్యదర్శి మెస్రం దాంజి పటేల్ ఆదివాసి రైతు సంఘం మండల అధ్యక్షులు శిడం రాము మాజీ ఎంపీపీ తలమడుగు నీలగిరి అశోక్ సలహాదారు తలమడుగు మండలం అనక రాంజీ.మండల ఉపాధ్యక్షులు తలమడుగు నీలగిరి లక్ష్మి పేందూరు రఘునాథ్ మాజీ సర్పంచ్ కోవా గోవిందరావు మాజీ సర్పంచ్ మెస్రం హనుమంతు మాజీ ఎంపీటీసీ దుర్వ లక్ష్మణ్ పటేల్ నైతం రాము పటేల్ గోడం ప్రభాకర్ దుర్వా నరేందర్ తదితరులు పాల్గొన్నారు




మండలానికి ఎమ్మెల్సీ ఎలక్షన్స్ నిమిత్తం లారీ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ గారు మరియు అదిలాబాద్ జిల్లా చైర్మన్ మరియు బోత్ మండల చైర్మన్ ముజ్జు మరియు లారీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొని వచ్చే 27 తేదీన గ్రాడ్యుయేటర్ల ఎమ్మెల్సీ అయినటువంటి అంజి రెడ్డి ఓటు వేసి గెలిపించాలని. నిర్ణయించడం జరిగింది. చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగు జిల్లాలలో తిరుగుతూ మన లారీ అసోసియేషన్ వారందరూ కలిసి వారికి సంబంధించిన వారిని అంజి రెడ్డికి ఓటు వేయించాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరే రవీందర్ . ఎంపీటీసీ పిడుగు అశోక్ రెడ్డి పాల్గొన్నారు


# నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరుతో ఉన్న నఖిలీ ఫేస్ బుక్ ఖాతాలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుతో కొందరు నఖిలీ ఫేస్బుక్ ఖాతాలను సృష్టించారని, ఆయా ఫేస్బుక్ ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పేరుతో, ఫోటోలతో ఉన్న ఫేస్ బుక్ ఖాతాలు నకిలీవని, ఈ నఖిలీ ఫేస్ బుక్ ఖాతాలపై ఇప్పటికే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ నకిలీ సోషల్ మీడియా ఖాతాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# క్రికెట్ టౌర్నమెంటు ముగింపులో పాల్గొన్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ నెరడిగొండ మండలంలోని రోల్ మామడలో రోల్ మామడ యూత్ నిర్వహించిన క్రికెట్ టౌర్నమెంటు ముగింపు కార్యక్రమానికి ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి గెలిచిన మూడు టీములకు బహుమతులు మరియు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువకులకు మంచి మార్గంలో ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్పు కోసం పునాది వేయాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: విలువలతో కూడిన రాజకీయాలను ముందుకు తెచ్చేందుకు ఎక్కడో దగ్గర మార్పు కోసం పునాది వేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకప్పటి గౌరవప్రదమైన రాజకీయాలు ఇప్పుడు లేవనీ, ముఖ్యమంత్రి మొదలు ఎవరు తప్పుచేసినా, మీరు చేస్తున్నది తప్పు అని ముఖంమీద చెప్పి, సక్రమమార్గంలో నడిపే రాజనీతిజ్ఞుల అవసరం ఉన్నదని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మాజీ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్ రచించిన 'విజయతెలంగాణ' పుస్తకాన్ని శుక్రవారంనాడిక్కడి జలవిహార్‌లో సీఎం ఆవిష్కరించారు. ఒకప్పటి టెస్ట్‌మ్యాచ్‌ల తరహా రాజకీయాలు ఇప్పుడు లేవనీ, ఇప్పుడంతా 20-20 మ్యాచ్‌లే ఆడాల్సి వస్తున్నదని ఉదహరించారు. ఆటే అలా ఉన్నప్పుడు ఆ ఫార్మాట్‌లో ఆడకుంటే ఔట్ అవ్వాల్సి వస్తుందన్నారు. ఇష్టం ఉండి అలా మాట్లాడట్లేదనీ, పోటీలో ఉండటం కోసం తప్పనిసరై మాట్లాడాల్సి వస్తున్నదని చెప్పారు. దేవేందర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి వంటి దిగ్గజ రాజకీయనాయకులు క్రియాశీల రాజకీయాల్లో లేకపోవడం తెలంగాణకు నష్టమేనని అన్నారు. సీనియర్ రాజకీయనాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు తమ అనుభవాలను పుస్తకరూపంలో తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమాన్ని ఒక కుటుంబం విజయంగా చిత్రీకరించే ప్రయత్నాలు గడచిన పదేండ్లలో జరిగాయని చెప్పారు. ఉద్యమ చరిత్రను తమకు అనుకూలంగా మలుచుకున్నారనీ, ఒక వ్యక్తి, ఒక కుటుంబం, ఒక రాజకీయ పార్టీనే తెలంగాణ అని చరిత్రలో రాసే ప్రయత్నం చేశారని విమర్శించారు. కానీ 'విజయ తెలంగాణ' పుస్తకంలో దేవేందర్‌గౌడ్ తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రజల కోణంలో పొందుపర్చారని వివరించారు. తెలంగాణ కోసం దేవేందర్‌గౌడ్ ఆనాడు తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదనీ, ఆనాడు ఆయన ఉన్న పార్టీలో నాయకుడి తర్వాత సరి సమానంగా చలామణి అయ్యారని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ కోసం మంచి జీవితాన్ని త్యాగం




చేసి బయటకు వచ్చారనీ, గోదావరి జలాలతోనే తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని ఆనాడు పాదయాత్ర చేశారనీ, దానివల్లే ఆనాటి పాలకులు చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును చేపట్టారని వివరించారు. తెలంగాణ అంటే 'టీజీ' అని ఉద్యమంలో యువకులు బండ్ల పైనా, గుండెలపైన రాసుకున్నారనీ, దేవేందర్ గౌడ్ ఆనాడు గోడలపైన టీజీ అని రాయించారని చెప్పారు. ఆ ప్రజల ఆకాంక్ష మేరకు తాము ప్రభుత్వం రాగానే టీఎస్‌ను టీజీ గా మార్చామన్నారు. జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర అధికారిక గీతంగా తీసుకొచ్చామనీ, ఇవేవీ తన ఆలోచనలు కావనీ, ప్రజల ఆలోచనలనీ, వాటిని తాము గుర్తిస్తున్నామని తెలిపారు. పుస్తక రచయిత టీ దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణకు ఏదీ ఉచితంగా రాలేదనీ, ఆది నుంచి ఇది పోరాటాల గడ్డే అని చెప్పారు. లండన్ మ్యూజియం తరహాలో తెలంగాణ వారసత్వ చరిత్రను కండ్లకు కడుతూ ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, హైదరాబాద్ సిటీ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు మాట్లాడారు. అంతకుముందు ప్రొఫెసర్ తిరుమలి తెలంగాణ చరిత్ర గురించి వివరించారు.

# వచ్చే బడ్జెట్ సెషన్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: వచ్చే బడ్జెట్ సెషన్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసిన కులగణన యావత్ దేశానికే రోడ్ మ్యాప్ అని చెప్పారు. ఎంతో శాస్త్రీయంగా చేపట్టిన ఈ కులగణనతో రాష్ట్ర ప్రజల సంక్షేమానికి బాటలు వేయబోతున్నామన్నారు. ఎస్సీ కులాల నుంచి వచ్చిన కొన్ని అభ్యంతరాలపై అధ్యయనానికి గడువు పెంచినట్టు తెలిపారు. ఎస్సీ ఉప కులాలకు సంబంధించిన అభ్యంతరాలపై కమిషన్ అధ్యయనం చేస్తోందన్నారు. కులగణనపై ఎలాంటి రాజకీయ జోక్యమూ ఉండదనీ, ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికను యథాతథంగా అమలు చేస్తామని చెప్పారు. శనివారంనాడిక్కడ తుగ్లక్ రోడ్‌లోని అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. 1931 తర్వాత ఇప్పటి వరకూ కులగణన జరగలేదన్నారు. మొదటి దశలో మిస్ అయిన వారి కోసం ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి కులగణన చేపడుతున్నట్టు వెల్లడించారు. ఇకపై కేంద్రంలోని బీజేపీ సర్కారు, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో తెలంగాణ విధానాన్ని అనుసరించక తప్పదన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ, కుల గణనలో తెలంగాణ ఒక రోల్ మోడల్‌గా నిలిచిందని చెప్పారు. వర్గాలవారీగా లెక్కలు తేల్చటంలో కులగణన మొదటి దశ పూర్తయిందని వివరించారు. ఇకపై ఈ వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలో కసరత్తు చేస్తామన్నారు. వీటి ఆధారంగా భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి, ఇతర స్కీంలను అమలు చేసే దిశలో ముందుకెళ్తామన్నారు. ఇప్పటి వరకు మా శాతం ఇంతని చెప్పే వాళ్లే కానీ, అందుకు ఆధారాలు లేవని అన్నారు. తొలిసారి తాము చేపట్టిన కులగణన సర్వేలో సామాజిక వర్గాల లెక్కలు తేలాయని వివరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు కలిపి రాష్ట్రంలో 85 శాతం ఉన్నట్టు తన సర్వేలో కూడా తేలిందన్నారు. మరి అసలు పంచాయితీ ఎక్కడిదనీ, మంచిని గుర్తించకుండా ఏదో విమర్శించాలనే ఉద్దేశంతో బీజేపి, బీఆర్ఎస్‌లు ఉన్నాయని తెలిపారు. ఈ రెండు పార్టీలూ ప్రజలను ఉద్రేకపరిచే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రాజకీయ కోణంలో కాకుండా, ప్రజా సంక్షేమ కోణంలోనే కులగణన జరిగిందన్నారు.

బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశం పెట్టాలి

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్టు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ రిజర్వేషన్లు అమలు చేయనున్నట్టు ఇప్పటికే చెప్పామన్నారు. ఈ రిజర్వేషన్లను ప్రతిపక్షాలు అమలు చేయడానికి ముందుకు రావాలన్నారు. అవసరమైతే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో




తీర్మానం ప్రవేశ పెట్టి ఆమోదం చేస్తామన్నారు. మార్చి 10లోపు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టి ప్రధాని మోడీ ఈ తీర్మానాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రంలోని మోడీ సర్కారుకు నిజంగా బీసీలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, త్వరలో చేపట్టబోయే దేశ జానాభా లెక్కలతో పాటు కులగణన చేయాలని ఆయన సవాల్ విసిరారు. ఆ కులగణనలో ఒకవేళ తెలంగాణలోని బీసీల సంఖ్య పెరిగితే అప్పుడు ప్రశ్నించాలన్నారు. అంతేకానీ.. గుడ్డిగా విమర్శలు చేయడం సరికాదని బీజేపీ నేతలకు హితవు పలికారు.

కేసీఆర్ సర్వే అస్పష్టం

ఒక్కో ఎన్యుమరేటర్‌కి 150 ఇండ్లు కేటాయించి, 50 రోజులు శాస్త్రీయ పద్ధతిలో చేసిన సర్వేలో ప్రజలు స్వయంగా చెప్పిన వివరాలే రికార్డుల్లో నమోదయ్యాయని సీఎం వెల్లడించారు. ఇందులో ఒక్క తప్పు ఉన్నా చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఈ సర్వే కోసం ప్రతి ఉద్యోగికి రూ.10 వేలు అదనంగా చెల్లించామన్నారు. కానీ కేసీఆర్ కాలేజీ విద్యార్థులతో అస్పష్టమైన సమగ్ర కుటుంబ సర్వే చేశారని విమర్శించారు. ఈ సర్వేలో కేవలం ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలు అనే 4 కేటగిరీలు మాత్రమే చూపారన్నారు. అందులో బీసీలు 51 శాతం, ఎస్సీలు 18 శాతం, ఎస్టీలు 10 శాతం, మిగతావాళ్ళు 'ఓసీ'లుగా ఉన్నారన్నారు. మరి మైనార్టీలు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. విద్యార్థులతో చేసిన ఈ సర్వేలో ఎస్సీల్లో 82 ఉప కులాలుగా ఉన్నట్టు చూపారనీ, కానీ ఉన్నవి 59 ఉప కులాలే అన్నారు. స్పెల్లింగ్ తప్పులను కూడా మరో ఉపకులంగా చూపినట్టు వివరించారు. అయినప్పటికీ.. కేసీఆర్ చేసిన సర్వేను అసెంబ్లీలో పెట్టలేదనీ, మంత్రి వర్గం ఆమోదించలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సర్వేలో మొత్తం 5 కేటగిరీలుగా విభజించి, ముస్లింలలో ఉన్న బీసీలను కూడా కలిపి చెప్పామన్నారు. ఆ ప్రకారం హిందూ, ముస్లిం బీసీలంతా కలిసి 56 శాతం అయ్యారని సీఎం చెప్పారు.

ఎవరేమనుకున్నా డోంట్ కేర్

తన గురించి ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా తాను పట్టించుకోనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మార్గదర్శకత్వం మేరకే కులగణన సహా అన్నీ చేస్తున్నామన్నారు.


# కేజ్రీవాల్ నివాసం 'శీష్ మహల్'పై విచారణకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసం శీష్‌మహల్ పునరుద్ధరణలో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. శీష్‌మహల్ పునరుద్ధరణకు పెట్టిన ఖర్చులపై సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సివిసి) దర్యాప్తుకు ఆదేశించింది. పునరుద్ధరణ పనులకు సంబంధించి సమగ్ర విచారణ జరపాలని కేంద్ర పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సిపిడబ్ల్యుడి)ని సివిసి కోరింది. సిపిడబ్ల్యుడి నివేదిక సమర్పించడంతో ఫిబ్రవరి 13న సివిసి విచారణకు ఆదేశించింది. కాగా, ఢిల్లీ సిఎం అధికార నివాసాన్ని దాదాపు రూ. 80 కోట్ల ప్రజాధనంతో మరమ్మత్తు చేపట్టినట్లు బిజెపి నేత విజేందర్ గుప్తా గతేడాది అక్టోబర్‌లో సివిసికి ఫిర్యాదుకు చేశారు. శీష్ మహల్‌ని ఆధునీకరించడంలో భాగంగా టాయిలెట్‌లో గోల్డెన్ కమోడ్, స్విమ్మింగ్‌పూల్, మినీ బార్ వంటివి ఏర్పాటు చేసుకున్నారని గుప్తా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ బంగ్లాను ఆధునీకరించడంలో భారీగా అవకతవకలు జరిగాయని బిజెపి నేతలు విమర్శించారు. ఇక ఈ అంశాన్నే ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజెపి ప్రచారాస్త్రంగా ఉ



పయోగించుకుని ఘన విజయం సాధించింది.

# హిట్టొచ్చినా ఛాన్సుల్లేవ్.. హీరోయిన్‌ని టార్గెట్ చేసారా?



పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? పరిశ్రమలో మేల్ డామినేషన్ ని ప్రశ్నించే నటీమణులకు అవకాశాలు దాదాపు లేనట్టే. ఎదురు దాడికి దిగడం, నిలదీయడం వంటివి సమస్యలను సృష్టిస్తాయి. సృజనాత్మక పరిశ్రమలో చాలా లౌక్యం అవసరం. అలాంటి వారికి మాత్రమే మనుగడ ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా రచ్చ చేసే నటీమణులను ఇండస్ట్రీ టార్గెట్ చేస్తుంది. అలాంటి ఒక సమస్యను మలయాళ పరిశ్రమలో పార్వతి తిరువోతు ఎదుర్కొన్నారా? అంటే.. అవుననే తన నుంచి సమాధానం. పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? అని ప్రశ్నిస్తే... ఎంపికల విషయంలో సెలక్టివ్ గా ఉండటం ఒక కారణమైతే, కొందరు హీరోలతో తాను నటించనని చెప్పడం మరో కారణమని కూడా పార్వతి స్వయంగా తెలిపారు. అలాగే మలయాళ చిత్ర పరిశ్రమలో తాను ఎదుర్కొన్న ఇతర సవాళ్ల గురించి బహిరంగంగా చర్చించారు. విజయాలు అందుకున్నా.. పరిమితంగానే అవకాశాలొస్తున్నాయి. కొందరు నటులతో నేను నటించలేదు. దానివల్ల వాళ్లు అవకాశాలివ్వరు.. అని పార్వతి అన్నారు. తాను కూడా వారితో పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదు. తన కంటూ కొన్ని నిబంధనలు ఉన్నాయని అంగీకరించింది. కొందరిని కాదనుకునే కొనసాగాలనే తన నిర్ణయంలో స్థిరంగా ఉన్నానని తెలిపారు. కొన్ని ఎదురు దెబ్బలు, అవకాశాల్లేకపోవడం కూడా స్వావలంబన వైపు ఆలోచించేలా చేసాయని పార్వతి అన్నారు. కుల్ అవకాశాలు కోల్పోవడం గురించి తాను ఇంతకుముందు కూడా మాట్లాడానని చెప్పిన పార్వతి.. అది ఇప్పటికీ ఒక కీలకమైన సమస్యగానే ఉందని అన్నారు. పరిశ్రమలో ఒకరిని సైలెంట్ చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి వారికి పని లేకుండా చేయడం అని తాను నమ్ముతోంది. అవకాశాలు లేకుండా ఎవరైనా నటీనటులు స్కిల్‌ని పెంచుకోలేరని పార్వతి అన్నారు. తమిళం, తెలుగు, హిందీ చిత్రాలలో నటించినా.. మలయాళంలో తనకు లభించిన అవకాశాలు తాను ఊహించిన దానికంటే చాలా తక్కువగా ఉన్నాయని పార్వతి వివరించింది. నేను కొందరితో నటించలేదు. వారు సహజంగానే అవకాశాలివ్వరు. కేవలం హీరోలే కాదు సాంకేతిక నిపుణులు కూడా అవకాశాలు రాకుండా చేస్తారని పార్వతి అన్నారు.

# ప్రముఖ నటుడిని పెళ్లాడిన టాలీవుడ్ హీరోయిన్

ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో అడివి శేష్ సరసన నటించింది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్, నారా రోహిత్ లాంటి యువహీరోల చిత్రాల్లోను నటించింది. ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! జన్నే తు యా జానే నా, ధోబీ ఘాట్, బాఘి 2, దమ్ మారో దమ్ వంటి చిత్రాలలో తన పాత్రలతో యువతరంలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ప్రతీక్ బబ్బర్ బాలీవుడ్‌లో అత్యంత పాపులర్ నటులలో ఒకరు. అతడు ప్రియా బెనర్జీతో చాలా కాలంగా డేటింగ్‌లో ఉన్నాడు. ప్రేమికులరోజున (14 ఫిబ్రవరి 2025న) నటి ప్రియా బెనర్జీని వివాహం చేసుకున్నాడు. ఈ జంట తమ వివాహాన్ని ధృవీకరిస్తూ కొన్ని పెళ్లి ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. దివంగత నటి స్మితా పాటిల్ ఇంటి వెలుపల మీడియాను ఈ జంట పలకరించారు. ప్రతీక్ ఇంట్లోనే వివాహ వేడుక జరిగింది. ఇటీవల నవ వధువు ప్రియా బెనర్జీ తన ఇన్‌స్టాలో పెళ్లికి సంబంధించిన కొన్ని గ్లింప్స్‌ను షేర్ చేసారు. ఈ పెళ్లిలో ప్రతీక్ బబ్బర్ పెళ్లి మండపానికి వచ్చి ఆచారాల కోసం తన పక్కన కూర్చోవడం చూసి ప్రియా భావోద్వేగానికి గురైన క్షణానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. వివాహానంతరం నవవధూవరులు పార్టీ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ప్రతీక్ - ప్రియా పెళ్లిలో ఎంపిక చేసిన అతిథులు.. సన్నిహితులు, కుటుంబ సభ్యుల నుండి శుభాకాంక్షలను అందుకున్నారు. వేదికపై పాటల కార్యక్రమం ఆకట్టుకుంది. రకుల్ ప్రతీక్ బబ్బర్ పాపులర్ సినీకుటుంబం నుంచి వచ్చిన నటవారసుడు. రాజ్ బబ్బర్ - దివంగత నటి స్మితా పాటిల్ దంపతుల కుమారుడు. అతడి తల్లి ప్రసవ సమస్యల కారణంగా మరణించడం ఒక విషాదం. తన తల్లితో సమయం గడపకపోయినా ప్రతీక్ ఎల్లప్పుడూ ఆమెపై ఎంతో ప్రేమాభిమానాలను చాటుకుంటూనే ఉన్నాడు.



పెళ్లిలోను తన తల్లిని సంస్మరిస్తూ నివాళులర్పించాడు. ఈ పెళ్లిలో, తరుణ్ తహిలియాని రూపొందించిన కస్టమ్ వివాహ దుస్తులలో నవవధూవరులు కనిపించారు. ఎంత వస్తే హిట్? టాలీవుడ్ లో ప్రియా జోరు: టాలీవుడ్ లో పలు చిత్రాల్లో తనదైన అందం, నటనతో ఆకట్టుకుంది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్ చిత్రంలో నటించింది. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ గ్లామరస్ పాత్రలో ఆకట్టుకుంటుంది. ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడివి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియాలలోను స్పీడ్ గా ఉంది.

# తండేల్ కు మరో వారం కలిసొచ్చిందిగా!


ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య ఇప్పుడు తండేల్ సినిమా సక్సెస్ తో ఫుల్ జోష్ మీదున్నాడు. చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్వరం గ్రామానికి చెందిన కొందరి మత్స్యకారుల జీవితంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుంది. రూ.100 కోట్ల మార్క్ దిశగా పరుగులెడుతున్న తండేల్ సినిమాకు పోటీ ఏమీ లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి రన్ తో కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా నిన్న తెలుగులో రెండు సినిమాలు రిలీజ్ అయ్యాయి. అవి బ్రహ్మా ఆనందం మరియు విశ్వక్ సేన్ లైలా సినిమాలు. అయితే ఈ రెండు సినిమాలకూ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ రాలేదు. బ్రహ్మా ఆనందం యావరేజ్ అంటుంటే,



లైలాను మాత్రం డిజాస్టర్ గా తేల్చేశారు. దీంతో ఈ అంశం తండేల్ కు కలిసిరానుంది. బాలీవుడ్ నుంచి ఛావా రిలీజైనప్పటికీ ఆ ఎఫెక్ట్ టాలీవుడ్ లో పెద్దగా ఉండదు. ఎలాగూ తెలుగు ఆడియన్స్ సపరేట్ గా ఉంటారు కాబట్టి బాలేని సినిమాలైన బ్రహ్మా ఆనందం, లైలా సినిమాలకు వెళ్లడం కంటే అవసరమైతే మరోసారైనా తండేల్ సినిమాకే వెళ్తారు. మొత్తానికి ఈ రెండు సినిమాలకు మంచి టాక్ రాకపోవడంతో క్రమంగా తండేల్ కు టికెట్ సేల్స్ పెరుగుతున్నాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల



ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. కంటే ముందు నాగీ మరో చిత్రమా? బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటి వరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యి షూటింగ్ ప్రారంభం అయిందనే వార్తలు వస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com